
మిగతా 2లో

## శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను వదిలి..




గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు : 10



# ఘనంగా శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు

### శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శించుకున్న రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద రావు, రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య, డైరీ అబివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం సి.సి.కుంట మండలం అమ్మాపూర్ గ్రామం లో పేదల తిరుపతి గా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.బుధవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కురుమూర్తి స్వామి దేవాలయం వద్ద కు చేరు కోగానే రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి లు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

మిగతా 2లో





# ఉమ్మడి మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట జిల్లాలోని మద్దూరు మండలంలో కడ నిధులు,ఇతర నిధులుతో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి ఉమ్మడి మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



# “చలించని ఎపూరి ప్రవీణ్... కదలని ఫైల్...! విద్యాశాఖలో చలనం ఎప్పుడు..?”

- ప్రజా వాణి లో పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త మహమ్మద్ అబ్బాస్
- కలెక్టర్ దృష్టి సారించినా మోక్షం లభించని కలిం సార్ ప్రమోషన్ ఫైల్.!

**మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహబూబ్‌నగర్ విద్యాశాఖలో చలనం అనే పదం పుస్తకాల్లో మాత్రమే మిగిలిపోయినట్లుంది. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి “విద్యాశాఖలో పారదర్శకత కావాలి” అని పలు సార్లు చెప్పినా డీఈఓ కార్యాలయం మాత్రం ‘చలించని ఎపురి ప్రవీణ్’ ఆధీనంలో “నిశ్చల సమాధి”లా మారిందట!
ఫైళ్లు మాత్రం కదలవు, కదిలేది ఒక్క కుర్చీ మీద ఉన్న ముచ్చటే! అర్హత కలిగిన కలీం సార్ ప్రమోషన్ ఫైల్ ఏ మూలన కుక్కి పెట్టారో దేవునికే తెలియాలి.“కలెక్టర్ జోక్యం చేసుకున్నా కదిలిందా? లేక మళ్లీ కాగితాల కూపంలో పడి మూతబడిందా?” అన్నది ఇప్పుడు మహబూబ్‌నగర్ విద్యావర్గంలో హాట్ టాపిక్ గా మారుతోంది.

**“ విద్యాశాఖలో చలనం ఎప్పుడు వస్తుంది..?”**

మహబూబ్‌నగర్ విద్యాశాఖలో చలనం కనిపించకపోవడంతో జిల్లా విద్యా వర్గాల్లో చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. అర్హత కలిగిన టీచర్లకు పదోన్నతులు ఆలస్యమవుతుండగా, బంధుప్రీతి, డేగల లాబీయింగ్ ప్రభావం ఇంకా కొనసాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార వర్గాల ప్రకారం, డీఈఓ కార్యాలయంలో ప్రవీణ్ గారి వద్ద బరువు పెట్టని అనేక ఫైళ్లు నెలలుగా పేరుకుపోయినట్లు సమాచారం. ముఖ్యంగా కలీం సార్ ప్రమోషన్ ఫైల్ విషయంలో అన్యాయం జరిగిందని ఉపాధ్యాయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో

## శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను వదిలి శ్రీశైలం వెళ్లే భక్తులకు సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ నవంబర్ 12 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల్ సోమశిల గ్రామంలో బుధవారం లక్ష చేప పిల్లలను కృష్ణా నదిలో వదిలిన మంత్రి జూపల్లి మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.బుధవారం సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మత్స్యకారులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి వంద శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. అనంతరం శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని పర్యటక శాఖాధికారి జిల్లా అధికారి కి నరసింహకు ఆదేశాలు జారీ చేశారు. వారితోపాటు పర్యటక శాఖ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు

**మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కురుమూర్తి ఆలయం కొండ దిగువన ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మంత్రి వాకిటి శ్రీ హరి, శాసన సభ్యులతో కలిసి మెట్ల మార్గంలో కొండ పై గల ఆలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకోగానే మంగళ వాయిద్యాల తో అర్చకులు సాంప్రదాయం ననుసరించి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయం లో కురుమూర్తి స్వామి కి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు శాసన సభ స్పీకర్ కు వివరించారు. అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అంద చేసి తీర్థ ప్రసాదాలు అంద చేశారు. దర్శనం అనంతరం రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొకటి గా నెరవేర్చేందుకు, రాష్ట్రానికి మంచి పేరు వచ్చేలా, ప్రజా పాలన ప్రభుత్వం ను మరో ఐదు సంవత్సరం లు ఉండేలా దీవించాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.పి.డి.జానకి, ఆలయ ఈ. ఓ మదనేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప తదితరులు ఉన్నారు.




# ఉమ్మడి మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## నిర్ణీత గడువులోపు అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్12:** ముందుగా మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రూ.కోటి 10లక్షల నిధులతో దాదాపు పూర్తి కావచ్చిన పీ ఏ సీ ఎస్ ( సింగిల్ విండో) కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రూ.55 లక్షలతో నిర్మిస్తున్న మద్దూరు సీ హెచ్ సీ ప్రహరీ నిర్మాణ పనులను చూశారు. ఆస్పత్రిలోకి వెళ్ళి అదనపు వార్డులో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసి ఆ వార్డును అందుబాటు లోకి తీసుకురావాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. తర్వాత రూ.30 కోట్లతో కొనసాగుతున్న మద్దూరు -మోమినాపూర్ రెండు వరసల బీటీ రోడ్డు నిర్మాణ పనులను చూసి,పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని అధికారులు, గుత్తేదారుని ప్రశ్నించారు. రోడ్డుకు ఒకవైపు ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు జరగక పోవడంతో పనులు ఆగి సాగుతున్నాయని, అలాగే మిషన్ భగీరథ పైప్ లైన్లు ఉన్న చోట కొంత సమస్యగా మారుతోందని గుత్తేదారుడు కలెక్టర్‌కు తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా స్తంభాలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు.అదే మార్గంలో రూ. కోటి 60 లక్షలతో వ్యయం తో నిర్మాణం అవుతున్న రేనివట్ల స్కూల్ కాంప్లెక్స్ పనులను చూశారు. పనుల్లో వేగం పెంచాలనీ,వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.ఆ తర్వాత మద్దూరు మండల కేంద్రం చింతల్ దిన్నే వెళ్ళే దారి పక్కన రూ.30 లక్షల నిధులతో చేపట్టిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనులకు ఇబ్బందిగా మారిన ఓ ప్రార్థనా మందిరాన్ని తొలగించే అంశంపై స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, అధికారులతో చర్చించారు. అందరూ కలిసి అక్కడే మరోచోట కొత్త మందిరాన్ని నిర్మించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి కోరారు. వీటితో పాటు మద్దూరు పోలీస్ స్టేషన్ చుట్టూ రూ. 60 లక్షలతో నిధులతో కొనసాగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. మద్దూరు మండల కేంద్రానికి సమీపంలో రూ.6 కోట్లతో నిర్మించే ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కూడా వారు పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పీఆర్ ఈ ఈ. హీర్యా నాయక్, డీ ఈ ఈ విలోక్,జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తాసిల్దారు మహేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎంపీ ఓ,రెవెన్యూ అధికారులు, పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త మహమ్మద్ అబ్బాస్ - కలెక్టర్ దృష్టి సారించినా మోక్షం లభించని కలిం సార్ ప్రమోషన్ ఫైల్.!

**మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహబూబ్‌నగర్ విద్యాశాఖలో చలనం అనే పదం పుస్తకాల్లో మాత్రమే మిగిలిపోయినట్లుంది. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి "విద్యాశాఖలో పారదర్శకత కావాలి" అని పలు సార్లు చెప్పినా డీఈఓ కార్యాలయం మాత్రం 'చలించని ఎపురి ప్రవీణ్' ఆధీనంలో "నిశ్చల సమాధి"లా మారిందట!

ఫైళ్లు మాత్రం కదలవు, కదిలేది ఒక్క కుర్చీ మీద ఉన్న ముచ్చటే! అర్హత కలిగిన కలీం సార్ ప్రమోషన్ ఫైల్ ఏ మూలన కుక్కి పెట్టారో దేవునికే తెలియాలి."కలెక్టర్ జోక్యం చేసుకున్నా కదిలిందా? లేక మళ్లీ కాగితాల కూపంలో పడి మూతబడిందా?" అన్నది ఇప్పుడు మహబూబ్‌నగర్ విద్యావర్గంలో హాట్ టాపిక్ గా మారుతోంది.

**" విద్యాశాఖలో చలనం ఎప్పుడు వస్తుంది..?"**

మహబూబ్‌నగర్ విద్యాశాఖలో చలనం కనిపించకపోవడంతో జిల్లా విద్యా వర్గాల్లో చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. అర్హత కలిగిన టీచర్లకు పదోన్నతులు ఆలస్యమవుతుండగా, బంధుప్రీతి, దేగల లాబీయింగ్ ప్రభావం ఇంకా కొనసాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.అధికార వర్గాల ప్రకారం, డీఈఓ కార్యాలయంలో ప్రవీణ్ గారి వద్ద బరువు పెట్టని అనేక ఫైళ్లు నెలలుగా పేరుకుపోయినట్లు సమాచారం. ముఖ్యంగా కలీం సార్ ప్రమోషన్ ఫైల్ విషయంలో అన్యాయం జరిగిందని ఉపాధ్యాయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యాశాఖలో పారదర్శకతను ప్రోత్సహించాలనే సూచనలు చేసినా, ఫలితాలు మాత్రం కనిపించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

విద్యాశాఖలోని సిబ్బంది మధ్య "ప్రవీణ్ గారి డెస్క్ పైన కదిలేది పేపర్ కప్పు మాత్రమే" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**కలీం సార్ ఫైల్ కదిలిందా?**

ప్రమోషన్ ఇచ్చారా? - లేదా బంధుప్రీతి దేగలు మళ్లీ రెక్కలు విప్పి ఆడిపాడుతున్నాయా? అనే సందేహాత్మక మయిన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖలో స్తబ్దత నెలకొంది. "కలెక్టర్ జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోతే, క్రమశిక్షణ ఎక్కడ ఉంది.?" అని విద్యావర్గం ప్రశ్నిస్తోంది."కలీం సార్ ఫైల్ కదిలితేనే విద్యాశాఖ కదిలిందని చెప్పాలి!" విజయేందిర బోయి "చలనం" తెస్తారా? లేక ప్రవీణ్ "నిశ్చలనం" కొనసాగిస్తారా? అని మేధావి వర్గం అంటున్నారు.

**విద్యా శాఖ లో అవినీతి వారసత్వం కొనసాగిస్తున్న.. వారసుడు..?**

జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో గత సంవత్సరం జరిగిన అనిశా దాడి అనంతరం, డీఈవో రవీందర్ పేరు వార్తల హెడ్లైన్ అయింది. కానీ, ఈ వ్యవహారం ఇక్కడితో ఆగదేమో అన్నది ఉద్యోగుల అభిప్రాయం. ఎందుకంటే, రవీందర్ గారి "విద్యా అవినీతి వారసత్వం" కొనసాగిస్తున్నట్లు చెబుతుంటారు ఆయన "సహచర వారసుడు" ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరిండెంట్ గా పని చేస్తు కుర్చీలో పాతుకుపోయిన శంభు ప్రసాద్.

అవినీతి తిమింగలం రవీందర్ జైలుకు వెళ్తే, శంభు ప్రసాద్ లాంటి వాళ్ళు మిగిలిన, కలిం సార్ లాంటి భాధితులు ఖార్చిన కన్నీటిలో ఈదుతూనే ఉన్నారు. 'శిక్షణ' అనే మాటను 'శిక్ష' గా మార్చే ఈ "శిక్షణాధికారులు" ప్రజాసేవకు కాకుండా వ్యక్తిగత సేవలకు కట్టుబడి ఉన్నారంటే అతిశయోక్తి కాదు.



## మాలల రణభేరి జయప్రదం చేయండి...

మాగనూర్, నవంబర్ 12(ప్రజా జ్యోతి) ఈనెల 23న హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో తలపెట్టిన మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయణ కోరారు. బుధవారం మాగనూర్ మండల కేంద్రంలో సంఘం సభ్యులతో కలిసి సభ కరపత్రాలు రిలీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, ఎలాంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా సుప్రీం కోర్టు సూచనలను పాటించకుండా రోస్టర్ పాయింట్ల కేటాయింపు లోను మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగా చేశారని మండిపడ్డారు.5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు, 1% ఉన్న గ్రూప్ 1 లోని వారికంటే తక్కువ ఉద్యోగాలు వస్తున్నాయంటే 1% కంటే తక్కువ రిజర్వేషన్ ను మాలలకు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపెరికల్ డేటా లేకుండా కులాల వారిగా చేసిన ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును పున: సమీక్షించి జీవో 99 ని సవరించి మాలలతో పాటు గ్రూప్ త్రీ లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు మధు,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సగరం రమేష్ ,మహేష్,రాఘవేందర్, అర్జున్, అనిల్, రవి, శంకర్, వాసు నరేష్ మహేష్ ఐలప్ప తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులపై కఠిన చర్యలు

**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 12:** వెల్దండ పోలీసు వారు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ శ్రీశైలం నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేయుచుండగా, మూసాపేట్ మండలం గ్రామానికి చెందిన మల్లగొని గంగాధర్ గౌడ్ అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూరాగా అతనిని వెల్దండ పోలీసు వారు ఆపి టెస్ట్ చేయగా, అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు. అనంతరం బుధవారం నాడు కల్వకుర్తి %జీఖీజీవీ% కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి గారు కావ్య అతనికి మూడు రోజు సాధారణ జైలు శిక్ష మరియు 600/- రూపాయలు జరిమానా విధించారు. కాబట్టి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా, క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని వెల్దండ ఎస్ఐ కురుమూర్తి తెలిపినారు.

## జిల్లా ఆసుపత్రికి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లు బహూకరణ

**నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 12ప్రజా జ్యోతి** హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ ఇండియా 303 క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రికి 7 లక్షల విలువైన ఆక్సిజన్ కాంస్ట్రెంటేటర్లు బహుకరణ చేసినట్లు మెడికల్ సూపరింటెండెంట్ ఉషారాణి తెలిపారు. ఐసీయూ, క్యాజువాలిటీ, అక్యూట్ మెడికల్ కేర్ వార్డుల యందు వినియోగానికి ఊపిరితిత్తులు మరియు ఛాతి సంబంధిత వ్యాధుల చికిత్సలో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు దాతల సహకారం ఎంతో పుణ్యకార్యం మరిన్ని వైద్య పరికరాల కోసం దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# యెన్నం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన వైద్యు బృందం

**మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ నగర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డినీ నగరంలోని ప్రముఖ వైద్యులు ఐఎంఏ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జె రాంమోహన్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల కాలంలో "ఎన్నడూ లేని విధంగా కేవలం 22 నెలలలోనే మహబూబ్ నగర్ పట్టణానికి శాశ్వత తాగునీరు, ఆధునిక అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుకు నిధుల సమీకరణలో ఎమ్మెల్యే కృషి ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ప్రభుత్వం నుంచి 824 కోట్ల రూపాయల నిధులు



మంజూరు చేయించడం, ఇది మహబూబ్ నగర్ అభివృద్ధి ప్రయాణంలో ఓ కీలక మైలురాయి" అని పేర్కొన్నారు. మహబూబ్ నగర్‌ను మున్సిపాలిటీ నుండి మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయం అని, ఈ నిర్ణయం మహబూబ్ నగర్ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైనదిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మహబూబ్ నగర్ ఎదుగుతున్నదని, దీనికి ఎమ్మెల్యే దూరదృష్టి నాయకత్వమే ప్రధాన కారణమని డాక్టర్ సామ్యేల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నగర అభివృద్ధికి తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని ఎమ్మెల్యే కి వైద్యులు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రజలు, వైద్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ అనిల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఏగూర్ ఆనంద్, డాక్టర్ విజయకాంత్, ఐఎంఏ సభ్యులు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్

**-ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం జిల్లా కలెక్టర్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 12:**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.బుధవారం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి డిజిటల్ స్క్రీన్ల ద్వారా బోధించే పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.యు డైస్ ఎప్పటికప్పుడు



అప్డేట్ చేయాలని, పాఠశాల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలన్నారు.పాఠశాల తరగతి గదిలోనే అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో త్వరలోనే కేంద్రానికి పక్కాభవనం నిర్మించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు పాఠశాలలో గ్రంథాలయం,నమాచార, క్రమశిక్షణ,ఆరోగ్య, ఫుడ్ కమిటీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నెలలోగా ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ మొక్క నాటారు. ఈ పర్యటనలో విద్యాశాఖ ఏపిఓ శ్రీనివాసులు,పాఠశాల జిహెచ్ఎం మద్దిలేటి, పంచాయతీ సెక్రెటరీ రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోమయ్యకు ఘన నివాళులు

**ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి, నవంబర్ 12 ( ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు. బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం లు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమయ్య మృతదేహానికి పూలమాలన్ని వేసి నివాళులర్పించి. రూ .10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమయ్య తల్లి కి



అందజేశారు. సోమయ్య కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యుల కు వారు భరోసా కల్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి నివాళులర్పించిన వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వెల్దండ టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కొండల్ యాదవ్, శ్రీను, అశోక్, ప్రభాకర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..ఎస్సై మాధవ రెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 12 ( ప్రజా జ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు జరిమానాలు తప్పవని, వాహనాదారులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 మందిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టామ న్నారు. వారికి జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ కావ్య తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన ఒక్కరికి ఒకరోజు జైలు శిక్ష, రూ. 500 జరిమానా, ఇద్దరికి రెండు రోజులు జైలు శిక్ష, రూ 700 జరిమానా, మరొకరికి మూడు రోజులు జైలు శిక్ష, రూ. 600 జరిమానా, ఇంకొకరికి నాలుగు రోజులు జైలు శిక్ష, రూ 500 జరిమానాలను విధించారన్నారు. ప్రతిరోజు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహ నాలు నడిపి పట్టుబడిన, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమనిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చ రించారు.

## నాగర్ కర్నూల్ బస్టాండ్‌లో ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

**-మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు**

**-ట్రాఫిక్ ఎస్.ఐ కళ్యాణ్**



నాగర్ కర్నూల్ (టౌన్) : నవంబర్ 12 ప్రజా జ్యోతి మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ ట్రాఫిక్ ఎస్.ఐ కళ్యాణ్ అన్నారు. డిపో మేనేజర్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ బస్టాండ్‌లో బుధవారం ట్రాఫిక్ ఎస్.ఐ కళ్యాణ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కళ్యాణ్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఫిర్యాదులు వచ్చాయని, మైనర్లను, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టప చర్యలు తీసుకుంటామని ప్రజల భద్రతకై ట్రాఫిక్ విభాగం కఠిన చర్యలు చేపడుతోందని అన్నారు.

# మహిళా భద్రతలో మరో మైలురాయి!

## భరోసా కేంద్రం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి




మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మహిళలు మరియు బాలికల రక్షణ, సహాయం, పునరావాసం లక్ష్యంగా 2024 నవంబర్ 12న స్థాపించబడిన భరోసా కేంద్రం, మహబూబ్‌నగర్, బుధ వారంతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా భరోసా కేంద్ర వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ ఇందిరా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి అధ్యక్షత వహించారు. గత ఒక సంవత్సరంలో భరోసా కేంద్రం మొత్తం 163 కేసులను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించింది.

**వీటిలో – పోక్సో కేసులు: 117, రేప్ కేసులు: 24, ఇతర కేసులు: 22, కౌన్సెలింగ్‌లు: 218 పరిహారాలు: 119** జిల్లా మహిళా అభివృద్ధి శాఖ సహకారంతో ఇప్పటివరకు రూ 11,25,000/- విలువైన పరిహారం 45 బాధితులకు అందించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇందిరా మాట్లాడుతూ "భరోసా కేంద్రం గత సంవత్సరం కాలంలో మహిళలు, బాలికలకు న్యాయం, మానసిక బలం, మరియు పునరావాసం అందించడంలో విశేష కృషి చేసింది. భవిష్యత్తులో ఈ సేవలు మరింత విస్తరించాలని కోరుకుంటున్నాను," అని అన్నారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ "భరోసా కేంద్రం మహిళల భద్రతకు, పిల్లల రక్షణకు విశ్వసనీయ వేదికగా నిలుస్తోంది. బాధితుల మానసిక ఆరోగ్య పునరుద్ధరణ కోసం 'ఫిలిస్ క్రిస్టల్' కౌన్సెలింగ్ పద్ధతులు విజయవంతంగా అమలు అవుతున్నాయి. బంగారు వృత్తం, మేపోల్, బీచ్ బాల్, సిలిండర్, చిత్రం, భయానికి నక్షత్రం, యిన్-యాంగ్ వంటి థెరపీ పద్ధతులు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయి," అని పేర్కొన్నారు. అలాగే, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ ఇందిరా సహకారంతో భరోసా కేంద్రం ఈ స్థాయిలో విజయాలు సాధించగలిగిందని ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ బీ . రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు నయీమ్ ఉద్దీన్, జే జే బీ గ్రేసీ, డి సీ పి ఓ నర్మద, భరోసా ఎస్సై అరుణ, కోఆర్డినేటర్ జి. అనిత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.


# "సేవా దీక్షకు సన్మానం – హోంగార్డ్ లక్ష్మయ్యకు ఘన వీడ్కోలు"



మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా పోలీస్ విభాగానికి చెందిన హోంగార్డ్ ఎస్. లక్ష్మయ్య (నంబర్ 592) 21 సంవత్సరాల విశిష్ట సేవ అనంతరం బుధ వారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "హోంగార్డ్ లక్ష్మయ్య పోలీస్ శాఖలో అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో సేవలందించారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకమైనవి. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖశాంతుల జీవితం గడపాలని పోలీస్ శాఖ తరపున హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను," అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ తరపున హోంగార్డ్ ఎస్. లక్ష్మయ్యకు సన్మానం నిర్వహించి, స్మారక చిహ్నం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందించి, భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హోమ్ గార్డ్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఎన్.బి. రత్నం, డి.ఎస్.పీలు జి.వి. రమణారెడ్డి, గిరిబాబు, ఆర్‌ఐలు నగేష్, కృష్ణయ్య, ఆర్‌ఎస్‌ఐ ఇందిరా, మరియు ఇతర హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వారి సూచన - పెద్దాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి- గణేష్



వెల్దండ ( ప్రజా జ్యోతి) నవంబర్ 12 : వెల్దండ మరియు పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలోని పత్తి రైతులు పత్తిని కి తీసుకెళ్లే రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ కొన్ని సూచనలు తెలియజేశారు. ఇందు మూలంగా రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకునేటప్పుడు యాప్ లోని మిల్లుల వివరాలు క్యాటగిరి కల్వకుర్తి ఏ కల్వకుర్తి బి లలో కల్వకుర్తి ఏ పరిధిలో శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్, తిరుమల మోడ్రన్ కాటన్ జిన్నింగ్ మిల్, ఎంగంపల్లి రోడ్డు మాచర్ల కల్వకుర్తి. శ్రీ బాలాజీ కాటన్ మిల్ నాగర్ కర్నూల్ రోడ్డు, తర్నికల్, కల్వకుర్తి. న్.డి.టీ కాటన్ ఇండస్ట్రీ ఊరుకొండ, శ్రీ సాయి గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్ జగబోయినపల్లి, ఊరుకొండ మండలం వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్, తుర్కల పెల్లి రోడ్డు కల్వకుర్తి. కల్వకుర్తి గణేష్ కాటన్ మిల్ తాండ్ర కల్వకుర్తి. లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ కొండారెడ్డిపల్లి. వంగూరు మండలం మల్లికార్జున కాటన్ ఇండస్ట్రీస్ పోల్కంపల్లి, వంగూరు, శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్ రాఘయిపల్లి, వెల్దండ, వీరాంజనేయ కాటన్ జిన్నింగ్ మిల్, తాండ్ర గేట్, కల్వకుర్తి మిల్లులకు స్లాట్ బుక్ చేసుకోగలరు.



## క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

దామరగిద్ద నవంబర్ 12(ప్రజాజ్యోతి):దామరగిద్ద మండలం మొగల్ మడక గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో బుధవారం దామరగిద్ద ఎస్సై రాజు పోలీసు సిబ్బంది కలిసి మొగల్ మడక గ్రామంలోని ఓనర్ గుంత హనుమంత్ ఇంటి వద్ద సుమారు 7 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డీటీ పంచనామా అనంతరం గుంత హనుమంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం అమ్మడం నిల్వ ఉంచడం నేరం అని అన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గిరిజనులవి ఓట్లు కావా.?

**గిరిజనులను అవమానిస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్**



రేవల్లి, నవంబర్ 12,(ప్రజా జ్యోతి):- గిరిజనుల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదా, గిరిజనుల ఓట్లు ఓట్లు కావా అని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.... పాత తాండ గ్రామపంచాయతీలో పది రోజులు ముందే వరి కోత కోసుకొని వడ్లు కుప్పలు వేసుకున్నట్టువంటి గిరిజనులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనబడుట లేదా అని అన్నారు. మంగళవారం జరిగినటువంటి ఐకెపి సెంటర్ ఓపెనింగ్ కి కాంగ్రెస్ పార్టీ పాతతాండ గ్రామపంచాయతీలో ఐకెపి సెంటర్ను రేవెల్లి మండల రూట్ మ్యాప్ లో లేకపోవడం, అదేవిధంగా ఓపెన్ చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు కుట్ర చేయాలని చూస్తుందన్నారు. అదే విధంగా గోపాల్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి గిరిజన బిడ్డల మీద ఒక కుట్ర కారణంగా రూట్ మ్యాప్ విషయంలో కేశంపేట గ్రామంలో ఐకెపి సెంటర్ ను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. కానీ పాత తాండ గ్రామపంచాయతీలో ఐకెపి సెంటర్ ఓపెన్ చేయలేకపోవడం అదొక కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులవి ఓట్లు కావా? ఎందుకు మాకు ఇంత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గిరిజనులు విస్మరిస్తూ కుట్రపూరితంగా వ్యవహరించడం సమంజ సం కాదని మండిపడ్డారు.

## ప్రజా సంబంధాల విభాగం పోలీస్ వ్యవస్థకు ముఖచిత్రం వంటిది

**ఎస్పీ దరావత్ జానకి**

**రాష్ట్ర డిజిపి చేత పి ఆర్ ఓ శ్రీనివాసులకు ప్రశంసా పత్రం**

మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) హైదరాబాద్‌లోని పెట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో మూడు రోజులపాటు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఎస్. శ్రీనివాసులు శిక్షణలో సఫలంగా పాల్గొని, రాష్ట్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి శ్రీనివాసులును అభినందిస్తూ, "ప్రజా సంబంధాల విభాగం పోలీస్ వ్యవస్థకు ముఖచిత్రం వంటిది. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను జిల్లాలోని ప్రజా సంబంధాల పనిలో వినియోగించి మరింత చురుకుగా సేవలందించాలని" సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ జీ పి రమేష్ రెడ్డి, డిసిపి రక్షిత మూర్తి, శిక్షణా





సమన్వయకర్త మధుసూదన్, తెలంగాణ సురక్షబృందం సభ్యులు పాల్గొన్నారు.

**దేవరకద్ర పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దరావత్ జానకి,**

మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా పోలీస్ అధికారి దరావత్ జానకి బుధ వారం దేవరకద్ర పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలు, కేసుల రిజిస్టర్లు, శిక్షణా పుస్తకాలు, ఎఫైయ్యర్ రికార్డులు, సీసీ కెమెరా ఫుటేజ్, మరియు పరిశుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. తరువాత స్టేషన్ సిబ్బందితో సమావేశమై స్థానిక నేర పరిస్థితులు, మహిళల భద్రత, రాత్రి పహారా విధులు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజలకు వేగవంతమైన, న్యాయసమ్మతమైన సేవలు అందించేందుకు బాధ్యతతో వ్యవహరించాలి అని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే, ప్రతి కేసును పారదర్శకంగా విచారించడం అత్యంత ముఖ్యమైనది. ప్రజలతో మర్యాద పూర్వకంగా, మానవతా దృష్టితో వ్యవహరించాలి. ప్రతి సిబ్బంది కర్తవ్యభావంతో పనిచేస్తే నేరాల నిరోధక చర్యలు మరింత బలపడతాయి" అని అన్నారు. అదే విధంగా, ఎస్పీ షీ టీమ్, భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను సమీక్షించి, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామస్థాయిలో పోలీసులు, ప్రజల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలంటూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్ఐ నాగన్న, స్టేషన్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి..ప్రిన్సిపాల్ నాగమణి

**ఉత్సాహంగా కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా క్రీడ పోటీలు**

కల్వకుర్తి, నవంబర్ 12 ( ప్రజా జ్యోతి) : క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రిన్సిపల్ నాగమణి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు రెండవ రోజు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ ఈ క్రీడ పోటీలలో ఉమ్మడి జిల్లాలోని 16 ఎం జె పి బాలికల



గురుకుల పాఠశాలలో, 8 పాఠశాల నుంచి దాదాపు 560 మంది విద్యార్థులు పాల్గొన్నారు అండర్ 14 -16 విభాగాలలో క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.అలాగే విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని క్రీడాకారులకు సూచించారు. క్రీడాభ్యాసం ద్వారా క్రీడాకారుల ఆత్మ విశ్వాసాన్ని పెంచి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎం జె పి పీడి సింధుజ, ఉమ్మడి జిల్లా వివిధ మండలాల నుంచి విచ్చేసిన పీడీలు, పిఇటీలు, ఇంచార్జ్ టీచర్లు క్రీడాకారిణిలు పాల్గొన్నారు.

## చెట్లు కొట్టివేసిన అటవీ భూములలో తిరిగి మొక్కలు నాటిన అటవీ శాఖ అధికారులు

కొల్లాపూర్ నవంబర్ 12 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం లోని ముక్కి డి గుండం వట్టి మాకుల కుంట అటవీ ప్రాంతము లో చెట్లను నరికివేసి పోడు భూములు చేస్తున్న అటవీ



భూములలో అచ్చంపేట అటవీ శాఖ డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో బుధవారం భారీ సంఖ్యలో అటవీశాఖ అధికారులు పాల్గొని మొక్కలను నాటారు. కాగా వట్టి మాకు ల కుంట అటవీ ప్రాంతము లో చెట్లను నరికి వేసి పోడు వ్యవసాయం ను గిరిజనులు చేసుకుంటున్న సమాచారం అందు కున్న కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పోడు వ్యవసాయం చేసుకొనుటకు ప్రయత్నం చేస్తున్న గిరిజనులను మంగళవారం నివారించగా గిరిజనులు అటవీ శాఖ అధికారుల పై దాడులు చేసిన నేపథ్యం లో అటవీ శాఖ అధికారులు దాడి సంఘటనను సిరియస్ గా తీసుకొని బుధవారం వందల సంఖ్యలో అటవీ శాఖ అధికారులు వట్టి మాకు ల కుంట అటవీ ప్రాంతం కు చేరుకొని గిరిజనులు చెట్లు నరికి వ్యవసాయం చేసు కొంటున్న అటవీ భూముల లో తిరిగి చెట్లు నాటారు. అచ్చంపేట డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి మాట్లాడుతూ అడవులను నరికి వేసినా,అటవీ భూములలో అక్రమం గా వ్యవసాయం చేసే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# "మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**-రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు**

**-రైతులు తేమ శాతం 14 శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.**








**చిన్నంబావి నవంబర్ 12, (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో మాట్లాడి మండలంలో ఎన్ని ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని ఆరా తీయగా, మొత్తం 9,500 ఎకరాల్లో పంట సాగు చేసినట్లు అధికారులు తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుంది. దళారుల మోసాలకు గురి కాకుండా రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించాలి" అని సూచించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, చిన్నంబావి మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం తమ గ్రామాలకు నాలుగు కిలోమీటర్ల దూరంగా ఉందని,వెల్లటూర్ అయ్యవారిపల్లి గ్రామాలలో మరో మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, రైతుల విజ్ఞప్తిని మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వెలగొండ పాఠశాల ఆకస్మిక తనిఖీ.తదుపరి కలెక్టర్ వెలగొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బోధన నాణ్యత, విద్యార్థుల హాజరు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచిస్తూ, "ఏఐ ఆధారిత బోధనను సమర్థంగా అమలు చేయడానికి తరగతి గదుల్లో సరిపడినంత కంప్యూటర్లు మరియు స్థిరమైన ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలి" అని ఆదేశించారు. అదేవిధంగా 'పీఎం శ్రీ' పథకం కింద చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా హాజరు పద్ధతిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.చిన్నమారూర్ రైతుల భూ సమస్యపై క్షేత్రస్థాయిలో విచారణ.చిన్నమారూర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులు తమ భూములు రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లలో లేకపోవడంపై "భూభారతి" రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించారు. సర్వే నంబర్ 201లోని 7 ఎకరాలు 26 గుంటల భూమికి సంబంధించి రైతుల సమస్యపై కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో విచారణ చేశారు.ఆ తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ, "అర్జీదారుల రికార్డులను సమగ్రంగా పరిశీలించి, న్యాయంగా సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కే. శ్రీనివాస్, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఎంపీఓ రామస్వామి, ఆర్ ఐ రాములు, మండల అధికారులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే వైఎస్సార్ కిట్ అందజేత






**మహబూబ్ నగర్ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసే మహిళలకు వైఎస్సార్ కిట్‌ను అందజేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా కార్యకర్తలకు యూనిఫాం (చీరలు) ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ప్రజా ఆరోగ్య రంగంలో పోరాట సైనికులుగా సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇవ్వడం, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం, సురక్షిత ప్రసవాలు కోసం అవగాహన కల్పించడం వంటి పనుల్లో ఆశా కార్యకర్తల సేవలు అమూల్యమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రసవాలను ప్రభుత్వ దవాఖానల వైపు మళ్లించేందుకు సర్కార్ కట్టుబడి ఉందన్నారు. నవంబర్ 14వ తేదీ నుండి ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యే తల్లులకు వైఎస్సార్ కిట్ అందజేస్తామని స్పష్టం చేశారు. ఆ కిట్‌లో శిశువుకు అవసరమైన పౌడర్ , దుస్తులు, నూనె, దుప్పటి, దోమ తెర , సుబ్బులు , ఆయిల్స్, బాడీ లోషన్ ఉంటాయని ఆయన వివరించారు. పోషకాహార లోపంతో పుట్టే శిశువులకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణుల హెచ్చరికలను పేర్కొంటూ, ప్రతి గర్భిణి సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోనేవిధంగా ఆశా కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భిణిలు అవసరమైన పోషకాహారం తప్పనిసరిగా తీసుకోనేవిధంగా సూచనలు సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఆరోగ్య తెలంగాణ సాధనలో ఆశా కార్యకర్తల పాత్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి రాములు యాదవ్, అంజద్ , అశ్వాక్ , చర్ల శ్రీనివాసులు, మోయీజ్, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.